# నువ్వా నువ్వేనా

"న్యాగరా"

"నువ్వేనాళ సుబ్బారావ్! ఎవరో అనుకున్నాను' అని మునసబు గారు పలకరించాడు—బస్సు కోసం కరణంగారి అరుగుమీద కూచున్న సుబ్బారావుని.

'అవునండి నేనే'

'చాలాసంతోషంబాబూ! పట్నం వెళుతున్నావటగా! మాంచి ఉద్యోగమే అయిందటగా! పైన కూడా బాగానే ఒస్తుందటగా! నిన్ననే తెలిసింది. పెరమనెంటయ్యేదాకా పైన ఏమీ ముట్టుకోకు—అక్కడ మా వేలు విడిచిన మేనల్లుడొకడున్నాడయ్యా - వాడి అడ్రసు సరిగా తెలియదు. ఏజీ ఆఫీసులో పని చేస్తున్నాడు-అప్పర్ డివిజన్ క్లార్కు - ఒకవేళ ఈపాటికి సూపరింటెండెంట్ అయ్యేడేమోకూడా! పేరు మంత్రిప్రగడ భాస్కరరావు - వాణ్ణి నువ్వు కలిశావంటే, నీక్కావలసిన సదుపాయాలూ అవీ చూసి పెడతాడు - నేను ఫలానా అని చెప్పు- నెత్తిమీద పెట్టుకుంటాడు - వాళ్ళ యిల్లు కూడా పెద్దదే. నువ్వు వుంటే వాళ్ళ యింట్లోనే వుండొచ్చు కూడా-వాడి మనసు చాలా ఇదైంది. వాణ్ణి కలిసింతర్వాత నాకు వుత్తరం రాయ్'

'అలాగేనండి.'

'నే వస్తాను.' అని మునసబు గారు పొలంవైపు వెళ్ళిపోయాడు.

రావలసిన బస్సుకోసం ఆ మునసబుగారు వెళ్ళినవైపే చూస్తున్నాదన్న మాటేగాని, సుబ్బారావుకు కనుపిస్తున్నది అంతా పట్నమే... ఆ విశాలమైన వీధులు — ఆ ఎత్తైన మేడలు - గబ గబా పోయే ఆ మేడ బస్సులు — ఆటలో బుడుగాడిలా అంత రద్దీలోనూ అలా అలా పారిపోయే సైకిల్ రిక్షాలు — వెధవ సైకిల్ రిక్షాలు ఈ సారి ఎక్కకూడదు - పోయినసారి నడుం ఎంత నెప్పిపెట్టింది! ఖాళీ వున్నా, లేకపోయినా మేడ బస్సే ఎక్కాలి. అందులో వెళ్తుంటే మనుషుల నెత్తిన వెళ్తున్నట్టుంటుంది... పట్నం చేరగానే, ఏజీ ఆఫీసులో ఆ భాస్కరరావుగారిని కలవాలి ... ఆయన వాళ్ళ యింట్లోనే వుండిపొమ్మంటే, వాళ్ళ యింట్లోనో వాళ్ళ పక్క వాటాలోనో ఓ అమ్మాయి వుంటే- (అమ్మాయి ఎలాగూ వుంటుంది! అమ్మాయి ఎవడిక్కావాలి - అందమైన అమ్మాయి వుంటే ... ఆ అమ్మాయి నన్ను ప్రేమించి,

ఏమండీ! పెళ్ళిచేసుకుందామండీ! అంటే - అదేం యిప్పుడు కాదు. వుద్యోగం పెర్మనెంట్ అయిం తర్వాత అని నేనంటే ...

... ఆ సంగతికాస్తా ఆ అమ్మాయి తలిదండ్రులకో - వారు లేకపోతే, ఆ అమ్మాయి సంరక్షకులకో తెలిస్తే ... 'దానికేం నాయనా! అమ్మాయికి నువ్వూ, నీకూ అమ్మాయి నచ్చిం తర్వాత అనవసరంగా ఆలస్యం ఎందుకు?... శుభస్య శీఘ్రం అన్నారు పెద్దలు ...' అని ఆ పెద్దలూ ... మా పెద్దలు కలిసి మమ్మల్నిద్దర్నీ కలిపేస్తే ... అప్పుడు మేం అన్నీ ఎయిర్ కండిషన్డు సినిమాలే చూడాలి ... ఇక్కడ వెధవ సినీమాల్తో వుక్క బోసి చచ్చిపోతున్నాం ...' అని కరణంగారి అరుగు మీదకూచుని హైదరాబాదులో ఆనందిస్తున్నాడు సుబ్బారావు.

'ఎవరూ!' అంటూ కరణంగారు తలుపు తెరుచుకు బయటకు వచ్చారు.

'నేనండీ, సుబ్బారావుని.'

'నువ్వేనా! ఇంకా ఎవరో అనుకొన్నాను ... కాగితాలూ, అవీ జాగ్రత! అవన్నీ బనీను జేబులో పెట్టుకో ... రైలు టిక్కట్టుకూడా బనీను జేబులోనే పెట్టుకో ... దాని నంబరుమాత్రం కాగితం మీద నోట్ చేసుకుని వేరే జేబులో పెట్టుకో ... హైద్రాబాద్‌లో దిగ్గానే తెల్లబోయి చూడకు. వీడెవడో పలెటూరు బైతని, నీకు టోపీ వేసేస్తారు.'

'భలేవారండీ మీరు. హైద్రాబాదు నాకేం కొత్తకాదండీ. నేనెన్నిసార్లు వెళ్ళలేదూ?'

'అది సరే అనుకో - మన జాగ్రతలో మనం ఉండాలి. రాజమండ్రి టౌన్ స్టేషన్‌లోనే రైలెక్కు. పూరీ ప్యాసింజరయితే మంచిది - ఖాళీగా వుంటుంది. అయితే నువ్వు హైద్రాబాద్ వెళ్ళి తిరపతి వెళతావా?'

'డ్యూటీలో చేరిం తర్వాతనే దర్శనం చేసుకుంటానని మొక్కుకున్నానండి.'

'బాగుంది జాగ్రతగా వెళ్ళు. రేప్పొద్దున రైలు స్టేషన్‌లోకూడా యిలాగే కూచుంటావా ఏమిటి?... ఇది మన యిల్లుకనక సరిపోయింది. ఇదే ప్లాట్‌ఫారమ్ అయితే,' ఆ



సామాన్లు అలా వుంటాయా? ... ఆ బెడ్డింగుమీదకూచో-ఆసంచీ చంకకి తగిలించుకుని కాళ్ళమధ్య పడేసుకో ... ఆ పెట్టెని కుడిచేత్తో పట్టుకో-'

'మీరు మరీ యిదండి.'

● ● ●

'ఇది నా యస్. యస్. యల్. సి. సర్టిఫికేట్ సార్. ఇది మా హెడ్ మాస్టారిచ్చిన కాండక్ట్ సర్టిఫికేట్. ఇది మా గవర్నమెంట్ ఆసుపత్రి డాక్టరిచ్చిన ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ - ఇది, వుద్యోగంలో చేరడానికి అనుమతిస్తూ మా తల్లి దండ్రులు (క్షమించాలి. మా అమ్మగారు కీర్తిశేషులు) యిచ్చిన అనుమతిపత్రం.' అంటూ కాగితాలన్నీ ఆఫీసర్ టేబిలుమీద పెట్టాడు సుబ్బారావు.

'అన్నీ బాగానే వున్నాయ్, కానీ-' అంటూ నీళ్ళు నమిలాడు ఆఫీసర్

'ఏమిటి సార్! అనుమానిస్తున్నారు? ఈ గడ్డం వగైరాలా! - ఇది తిరపతి మొక్కు సార్ - వుద్యోగంలో చేరగానే, మొదటి శనివారం కాలినడకన కొండకి వస్తానని మొక్కుకున్నాను సార్.'

'అదేం కాదు నాయనా! నువ్వు నువ్వేనని ఒక సర్టిఫికేట్ కావాలి.'

'అదేమిటి సార్?'

'ఇది కొత్త రూల్. ఈ మధ్యనే వచ్చింది. రేపొద్దున మరొకడు ఎవరైనా వచ్చి, మీ వుద్యోగంలో చేరిన సుబ్బారావు దొంగ సుబ్బారావు. అసలు సుబ్బారావుని నేను. అన్నాడనుకో—'

'అదేమిటి సార్? నా 'పాస్పోర్ట్ ఫొటో'తో పోల్చుకోండి.'

'పోల్చుకున్నాకూడా వుత్తరోత్రా వచ్చే లావాదేవీలకు బాధ్యులం మేము-అని, ముగ్గురు పెద్దమనుషులు వుత్తరాలు యివ్వాలి. అవి తీసుకురా. అపాయింట్‌మెంట్ ఆర్డరు యిస్తాం.'

'నువ్వు మీ తలిదండ్రులకే పుట్టావా? ఏమిటి రుజువు అంటే ఏం చేస్తాం సార్?'

'నన్నేం చెయ్యమంటావ్ నాయనా! ఇదంతా సినీమాల ప్రభావం-ద్విపాత్రాచిత్రాలు ఎక్కువయిపోయి, కొందరు మోసగాళ్ళు 'నేనే అసలువాణ్ణి మీవుద్యోగంలో చేరినవాడు నకలు, వాడిని వుద్యోగంలోంచి తీసేసి, నా వుద్యోగం నా కివ్వండి, అంటూ బయల్దేరుతున్నారట! కలకత్తా, బొంబాయి, ఢిల్లీల్లో యిలాంటి కేసులు కొన్ని జరిగాయట కూడా-ముందు జాగ్రత కోసమని మన ప్రభుత్వం చేసిందే గాని, మరొకటికాదు. నువ్వు మీ వూరు వెళ్ళి, మీ నాన్నగారిచేతా, మీ గ్రామ మునసబు కరణాలచేతా వుత్తరాలు తీసుకురా-'

'అలాగైతే, ఈ శనివారం తిరపతి వెళ్ళడం పడదుసార్-'

'ఈ శనివారం కాకపోతే, మళ్ళీ శనివారం వెళ్ళచ్చు - శనివారాలు లేవుటయ్యా ... వెళ్ళు-వెళ్ళు'

• • •

'నాదేముందిరా అబ్బాయ్! నీ యిష్టమొచ్చినట్టు రాసి తీసుకురా - సంతకం పెడతాను. కాని ముందర ఆ మునసబుచేత చేయించి తీసుకురా ఆ తర్వాతనేను సంతకం చేస్తాను. అన్నట్టు మూడో సంతకం ఎవరు చేస్తార్రా?' అన్నాడు కరణంగారు వీధి అరుగుమీద కూచుని చుట్ట కాల్చుకుంటూ-

'మా నాన్నగారిచేత పెట్టిస్తానండి.' అన్నాడు సుబ్బారావు.

'సరే, వెళ్ళిరా-'

సుబ్బారావు కాగితాల కట్ట పుచ్చుకుని వెళ్ళిపోయాడు. కరణంగారు జాలిగా సుబ్బారావు వైపు చూసి, మళ్ళీ యిటుతిరిగి, పక్కనే కూచున్న ఓ మోతుబరి రైతుతో—

'ఏమయ్యా! వీడు సీతాపతి కొడుకేనంటావా?'

'బలేవోరండిమీరు! ఎరగనోడు ఆ ఆపీసరికి అనుమానమయితే. మీకూ అనుమానమేఁ?'

'అలాగైతే, మూడో సంతకం నువ్వు పెట్టకూడదూ?'

'మా టొరసకిఅన్నాగాని ఇలాంటి రాతకోతల్లో నన్నిరికించకండిబాబూ మీకు పున్నెముంటుంది.'

'ఎందుకయ్యా ఇంత భయం?'


'నిద్ర లేచింది మొదలు పడుకునేదాకా, మీకు సంతకాలు పెట్టడమే పనిగదా—మీకే అంత బయమయితే, నాకెంత బయం వుండాలి?'

'సర్లే, మునసబు చేత సంతకం పెట్టించుకు రమ్మన్నాంగా!

• • •

'అది సరే, సుబ్బారావుబాబూ! నీ మాట కాదంటున్నాననుకోకు - కరణంగారు ఎందుకు ముందర నన్నే సంతకం పెట్టమన్నాడూ అని...'

---




కాదలచుకున్న మంత్రిగారు ఓ పల్లెటూళ్ళో ఉపన్యసిస్తూ "మహాజనులారా నాకే మీ ఓటు వేస్తే మన వూళ్ళో యాక్సిడెంట్లు జరక్కుండా వీధులన్నీ ఓ వేపు మూయించేస్తా. ట్రాఫిక్కంతా ఓ వేపే వెళ్ళేట్లు నిరపాయకరంగా ఉండి, రద్దీ తగ్గి...."

"ఆగవయ్యా — పూరిమున్నది ఒకటే వీధి. బయటికెడితే ఒళ్ళి ఇళ్ళకి చేరేదెలా—" అన్నాడో సభికుడు.

'అదేం లేదండి. నే నెలాగూ యింటిదగ్గరే వుంటాను; మునసబు గారి దగ్గరా, మీ నాన్నగారి దగ్గరా సంతకాలు పెట్టించుకురా, ఆ తర్వాత నా సంతకం తీసుకుని మా యింటిముందే బస్సెక్కుదువు గాని అన్నారండి.'

'అదేం కాదు సుబ్బారావు బాబూ! ఇందులో ఏదో తిరకాసుంది. అర్ధరూపాయకి సంతకం పెట్టే కరణంగారు భయపడుతున్నాడంటే—'

'ఏమిటండీ! మీరుకూడా నన్ను అనుమానిస్తున్నారా?'

'అనుమానం కాదు బాబూ! అయనెందుకు సంతకం పెట్టలేదూ అని-పోనీ, మీ నాన్నగారిచేత ముందు పెట్టించుకురా.'

'సర్లెండి.'

● ● ●

'నువ్వు నువ్వేననీ, నిన్ను పోలిన వాళ్ళు ఎవరూ లేరనీ, వుండబోరనే, ఒకవేళ ఎవరైనావుండి, వాళ్ళు అసలైన 'నువ్వు' తామే అనీ అంటే, వచ్చే లావాదేవీలకు మేము బాధ్యులమని బాండు రాసివ్వాలా? అసలిది నమ్మవలసిన మాటేనా? ఎవరు నువ్వు? ఏమిటీనాటకం?' అంటూ లేచాడు సీతాపతిగారు సుబ్బారావు మీద.

'నాటకం కాదు నాన్నగారూ! ఇది నిజం. మీరుకూడా నన్ను అనుమానిస్తున్నారా? నేను సుబ్బారావుని... నేను సుబ్బారావునే అని ఎలాగ నమ్మించడం?'

'నువ్వు మా సుబ్బారావు కానే కాదు. వాడు హైద్రాబాద్‌లో వుద్యోగంలో చేరాడు. ఈవేళరాత్రి బయల్దేరి, ఎక్స్‌ప్రెస్ బస్‌లో రేపు తిరపతి చేరతాడు-లక్షణంగా స్వామి దర్శనం చేసుకుంటాడు. నువ్వు ఎవడివో మా వాడి పోలికలున్న మోసగాడివి. అనవాళ్ళు తెలుసుకునివచ్చి, నా చేత సంతకం పెట్టించుకుని వుద్యోగంలో చేరాలనుకుంటున్నావ్!'

'లేదు నాన్నగారూ! నేను మీ సుబ్బారావుని. నా చిన్నపుడు మీరు కోపంలో నన్ను కొట్టిన దెబ్బ యిదిగో చూడండి.' అని కుడిచెయ్యి చూపాడు. కావాలంటే నా యస్. యస్. యల్. సి. రిజిస్టరు ప్రకారం నా పుట్టుమచ్చలు తనిఖీ చేసుకోండి. మీరు నన్ను ఎప్పుడూ 'సుబ్బిగా!' అని పిలిచేవారు.'

'సుబ్బారావును 'సుబ్బిగా' అని పిలవక 'మోహన్' అని పిలుస్తారా నాయనా?'

'అదిగో; అది అమ్మ ఫోటో-' అని గోడనున్న ఫోటో చూపించాడు.

'ఏ యింటిగోడనైనా ఒక నడివయస్కురాలు ఫోటోవుంటే అది ఆ యింటియిల్లాలుదే! దానికి ఏదైనా ఓ పూలమాల వుంటే ఆమె కీ. శే. అవునా! ఈ నగ్న సత్యాలన్నీ

సాక్ష్యాలుగా నాకు చెప్పాలనుకుంటున్నావ్! నీ ట్రిక్కులు నా దగ్గరకాదు. మర్యాదగా వెళ్ళు, లేదా, సినిమాల్లోలాగా పోలీసుల్ని రప్పించాల్సి వస్తుంది."

"నాన్నగారూ! నా మాట వినండి. ఈ యింట్లో ఏ గది ఏమిటో చెప్తాను."

"ఉన్న నాలుగ్గదులూ స్పష్టంగా కనిపిస్తూనే వున్నాయ్. నువ్వు చెప్పేదేమిటి?

"మీకు కారం ఎక్కువ కావాలి."

"ఏం, నువ్వు వంటలు కూడా చెయ్యగలవా?

"అదికాదు — నాన్నగారూ! మీకు కారం ఎక్కువ, మాకు కారం తక్కువ యిష్టం అని, వంటవాడు ఓ సారి కారం తక్కువవేస్తే, వాణ్ణి మీరు పట్టుకు కొట్టారు,"

"వాణ్ణి నేను చాలా సార్లు కొట్టాను."

"ప్రతిదీ మీరు అలా కొట్టి పారేస్తే, నేనేం చెప్పగలను. నాకీ వుద్యోగం ప్రాప్తిలేదు."

"నీకు జైలుప్రాప్తి వుంది, పోలీసుల్ని పిలిపించి జైలుకు పంపిస్తానుండు - నువ్వు నా కొడుకువా! నీకు నేను కాగితాలు రాసివ్వాలా! ఇంకా నయం—సంతకంతో సరి పెట్టావు - ఆ ఆఫీసరు లంచం అడిగాడు - వాడికి ఒకటో రెండో పచ్చకాగితాలు యివ్వాలి. తేతెమ్మన్నావు కాదు - ఇంకానయం!"

"నాన్నగారూ!"

"ఏం కొడుగ్గారూ!"

"ఇంకొక్కటే చెప్తున్నాను-కావాలంటే ఈ గడ్డం నిజమైందో, కాదో మీరే పరీక్షచేసుకోండి-"

"ఇన్ని కనిపెట్టి చేసిన వాడివి, గడ్డంమాత్రం పెంచుకోలేవా నాయనా; ఈ ట్రిక్కులన్నీ సినీమాల్లో అయితే నమ్ముతారుగాని-నేనుమాత్రం ఛస్తే నమ్మను. మా వాడికేమయ్యా! హైద్రాబాదులో రాజాలాంటి వుద్యోగం చేస్తున్నాడు-వాడిలావున్నంత మాత్రాన,



రెండు రోజుల పెళ్ళికి, తాయారమ్మగారు ఉన్న బట్టలన్నీ ఆరు పెట్లూ రెండు బెడ్డింగుల్లో సర్దింది. బండెడు సామానూ ప్లాట్ ఫారంమీద పెట్టించిఇంటాయన "తాయారూ, భోషాణం కూడా తీసుకు రావలసింది" అన్నాడు.

ఆవిడ చూపులతోనే కొట్టినంత పని చేసింది.

"వేళాకోళంకాదు తాయారూ. రైలు టిక్కట్లు భోషాణంమీదే వదిలేసి వచ్చాం."

వాడే అనుకుంటామా? వెళ్ళు... వెళ్లు... లేదా—'

'నాకు ఆత్మహత్య శరణ్యం!'

'అది నీ యిష్టం. మా వాడెప్పుడైనా, నా ఎదుట ఇంత లేసి మాటలన్నాడా? అసలు నోరెత్తి ఎరుగునా!'

నోరుమూసుకు వెళ్లాల్సి వచ్చింది సుబ్బారావుకు.

దారీ తెన్నూ తోచడంలేదు.

• • •


'కమాన్, మిస్టర్ సుబ్బారావ్! వెల్‌కం టు ది ఆఫీస్-ఏం! ఇంత ఆలస్యం?' అని ఆఫీసరు ఎంతో అప్యాయంగా స్వాగతం చెప్పాడు సుబ్బారావుకు-

'సారీ, సార్ సంతకాలు లేటయ్యాయ్.' అని కాగితాల కట్ట ఆఫీసరు ఎదుట పెట్టాడు-సుబ్బారావు.

అన్నీ శ్రద్ధగా పరిశీలించాడు ఆఫీసరు-చివరకి పెదవి విరుస్తూ—

'సారీ-అయాం వెరీసారీ సుబ్బారావ్! మాకాక్కావలసిన వయసు కన్న, నీవయసు మూడురోజులు ఎక్కువయింది,'

'అయితే, నేను వుద్యోగానికి అన్‌ఫిట్టేనా!'



□□□